మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

## నేటిమాట


" మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు "

-స్వామి వివేకానంద.



Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :23 | సోమవారం ,23 డిసెంబర్ 2024 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-



# బాపుకు ఏమైంది..?

### బేటా మీద కేసు పెట్టినా కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదు?

**హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** తెలంగాణ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. గత ప్రభుత్వం హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈరేసు వ్యవహారంలో రూ.56 కోట్ల రూపాయలు ఎలాంటి అనుమతి లేకుండా ఓ విదేశీ సంస్థకు కేటాయించినట్లు తేలింది. రిజర్వు బ్యాంకు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 కోట్ల జరిమానా కూడా విధించింది. కేటాయించిన తర్వాత కూడా దానిని ప్రభుత్వం ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులు దారిమళ్లినట్లు భావించింది.

2లో

# అల్లు అర్జున్‌పై ప్రెస్‌మీట్..

### ఏసీపీ విష్ణుమూర్తిపై పోలీస్ శాఖ సీరియస్

హైదరాబాద్,22డిసెంబర్(క్రాంతి న్యూస్ ): ఏసీపీ విష్ణుమూర్తిపై పోలీస్‌శాఖ సీరియస్ అయింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అల్లు అర్జున్‌ను తిడుతూ ప్రెస్‌మీట్ పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. విష్ణుమూర్తిపై చర్యలు తీసుకోవాలని సెంట్రల్‌జోన్ డీసీపీ అక్షంశ్ యాదవ్ డీజీపీ కార్యాలయానికి నివేదిక పంపించారు.

2లో





2లో

రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా - జగపతి బాబు

# 2024లో క్రైమ్ రేట్ కొంత పెరిగింది

### : సీపీ ఆనంద్



**హైదరాబాద్,22 డిసెంబర్(క్రాంతిన్యూస్):** హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదిక పై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. హైదరాబాద్ కమిషనర్ పరిధిలో అన్ని పండగలు ప్రశాంతంగా ముగిసాయి అని ఆయన అన్నారు. హెూమ్ గార్డ్ నుండి సిపి వరకు అందరూ ఫాస్ట్ గా కష్టపడ్డారు.. అందరికీ కృతజ్ఞతలు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు కూడా విజయవంతంగా పూర్తి చేసాం.

క్రైమ్ రేట్ ఈ సంవత్సరం కొంత పెరిగింది. క్రైమ్ జరిగినప్పుడు ఏడు నిమిషాల కన్నా తక్కువ సమయానికి చేరుకుంటున్నాం. 129 పెట్రోల్ కార్స్, 210 బ్లు కోల్ట్స్ వాహనాలు, ఇంటర్ సెట్టర్ వాహనాలను కూడా విజిబుల్ పోలీస్ సింగ్ లో భాగస్వామ్యం చేశాం. గణేష్ ఉత్సవాలు తర్వాత సౌండ్ పొల్యూషన్ పై చర్యలు తీసుకున్నం. ఈ చర్యపై నగరవాసుల నుంచి మద్దతు లభించింది. ముత్యాలమ్మ గుడి ఇష్యూ తర్వాత నిరాశ్రయులను షెల్టర్ హెూమ్కు తరలించాము.

2లో

# హైదరాబాద్‌లో కుప్పకూలుతున్న రియల్ ఎస్టేట్




**హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):** దేశవ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలు రోజురోజుకూ రికార్డు స్థాయిలో పడిపోతున్నాయి. ఒకప్పుడు జోరుగా సాగిన దేశీయ రియల్ ఎస్టేట్ రంగం ఇప్పుడు మళ్లీ కుప్పకూలుతోంది. ప్రస్తుత సంవత్సరం అమ్మకాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఇళ్ల అమ్మకాలపై ఇటీవల విడుదలైన నివేదికలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ప్రాప్ ఈక్విటీ విడుదల చేసిన తాజా గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 9 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు 21 శాతం తగ్గాయని చెబుతున్నారు. ఢిల్లీ ఎన్సి ఆర్ , ముంబై, నవీ ముంబై, బెంగళూరు, కోల్‌కతా, పూణే, హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాల్లో 1.08 లక్షల యూనిట్ల ఇళ్లు అమ్ముడయ్యాయి.

2లో



2లో

ఇంటిపై దాడి.. అల్లు అరవింద్ స్పందన



2లో

టోల్ రుసుము శాశ్వతం కాదు

# పంచాయతీ ఎన్నికలు..

### ఇద్దరు పిల్లల నిబంధనపై కీలక నిర్ణయం

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): తెలంగాణలో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసి పది నెలలు గడిచింది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి నిధులు రావడం లేదు. సమస్యలు పేరుకుపోతున్నాయి. అభివృద్ధి కుంటుపడుతోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లు సవరించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు బీసీ గణన కూడా చేపట్టింది. గణన పూర్తయింది. ఆన్‌లైన్ ప్రక్రియ కూడా ముగిసింది. ఈ నేపథ్యంలో పంచాయతీ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.




2లో

# రాహుల్ గాంధీకి షాక్..


### సమన్లు జారీచేసిన యూపీ కోర్టు



న్యూ ఢిల్లీ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉత్తర్ ప్రదేశ్ కోర్టు సమన్లు జారీచేసింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కులగణనపై ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దాఖలైన కేసులో బరేలీ జిల్లా సమన్లు జారీ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

కులగణనపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు దేశంలో అశాంతిని రకత్తించేలా ఉన్నాయని, అంతర్యుద్ధానికి దారితీ సేలా ఉన్నాయని పేర్కొంటూ పంకజ్ పాఠక్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశాడు.

2లో



8లో

100 కోట్లు ఇచ్చినా చేయను

# మెదక్ చర్చికి 100 ఏళ్ళు

- వందేళ్ల పండగకు ముస్తాబవుతున్న మెదక్ చర్చి
- 23న శతాబ్ది చర్చి నిర్మాణ ప్రదాత చార్లెస్ వాకర్ పాస్నెట్ రక్తసంబంధీకుల రాక
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ చర్చి వల్లే 'మెదక్'కు ఆ పేరు
- మూడు గవాక్షాలు, పలు రంగుటద్దాలతో నిర్మాణం

(క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)

5లో





8లో

అనుకున్నట్టుగానే ట్రోల్స్ చేసారు

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# అల్లు అర్జున్‌పై ప్రెస్‌మీట్..

## ఏసీపీ విష్ణుమూర్తిపై పోలీస్ శాఖ సీరియస్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఏసీపీ విష్ణు మూర్తిపై పోలీస్ శాఖ సీరియస్ అయింది. అల్లు అర్జున్‌ను తిడుతూ ఏసీపీ విష్ణుమూర్తి రీసెంట్‌గా ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్ పెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రెస్ మీట్ పెట్టడంపై పోలీస్ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించడంపై పోలీస్ శాఖ ఫైర్ అయింది.

### విష్ణుమూర్తిపై చర్యలు తీసుకోండి

ఈ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ అక్షంశ్ యాదవ్.. డీజీపీ కార్యాలయానికి నివేదిక పంపించారు. విష్ణుమూర్తిపై చర్యలు తీసుకోవాలని డీసీపీ నివేదికలో పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీపీ అక్షంశ్ యాదవ్ అన్నారు. కాగా ప్రస్తుతం ఏసీపీగా ఉన్న విష్ణుమూర్తి గతంలో నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ డీఎస్పీగా పనిచేశారు. అంతేకాకుండా గతంలో డీజీపీ ఆఫీస్‌కు విష్ణుమూర్తిని అటాచ్ చేశారు. ఇక 2024లో విష్ణుమూర్తిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# 2024లో క్రైమ్ రేట్ కొంత పెరిగింది : సీపీ ఆనంద్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ సంవత్సరం మొత్తం 35944 ఎఫ్ఐఆర్లో నమోదయ్యాయి. గత సంవత్సరం ఈసారి 45% ఎఫ్ఐఆర్ ల శాతం పెరిగింది. మర్డర్లు 13 శాతం తగ్గాయి .. అటెంప్ట్ మర్డర్ కేసెస్ కూడా తగ్గాయి. కిడ్నాప్ కేసుల్లో 88% పెరుగుదల ఉంది. ఆస్తికి సంబంధించిన నేరాల్లో 67 శాతం పెరుగుదల ఉంది. నేరాలు డిటెక్ట్ చేసే పర్సంటేజ్ 59% ఉంది. రికవరీ పర్సంటేజ్ 58% ఉంది. 36 రకాల సైబర్ నేరాలు ఈ సంవత్సరం చూసాము. డిజిటల్ అరెస్టులు ఎక్కువ శాతం రిపోర్ట్ అవుతున్నాయి. 4042 సైబర్ క్రైమ్ లో నమోదు చేశాము.. ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి. 297 కోట్లు సైబర్ నేరాల్లో పోగొట్టుకున్నారు. 42 కోట్లు సైబర్ నెరకాల నుండి రికవరీ చేయగలి గాము. సైబర్ నేరాల్లో 30 శాతం కేసు డిటెక్షన్ పెరుగుదల ఉంది. 500 మంది కన్నా ఎక్కువ సైబర్ క్రిమినల్స్ ను అరెస్ట్ చేశాము అని సీపీ ఆనంద్ పేర్కొన్నారు.

### బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్

అవును... సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనకు సంబంధిచి హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ ఓ వీడియోను విడుదల చేశారు. ఇదే సమయంలో.. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీవీ ఆనంద్ తో పాటు చిక్కడపల్లి ఏసీపీ రమేష్, సీఐ రాజు నాయక్ లు జరిగిన ఘటనపై వివరణ ఇచ్చారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీవీ ఆనంద్... సంధ్య థియేటర్ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని.. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై మీడియా అడిగిన ప్రశ్నలకు సీపీ సమాధానాలు చెప్పారు.

"సినిమా చూశాకే వెళ్తానని అల్లు అర్జున్ అన్నారు!" ఇదే సమయంలో.. ప్రస్తుతం కేసుపై దర్యాప్తు జరుగుతుందని, కేసు కోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఈ సమయంలో... నాడు రాత్రి సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ ను సీవీ ఆనంద్ విడుదల చేశారు. ఈ వీడియోలో అత్యంత కీలకమైన మెజారిటీ విషయాలు క్యాప్చర్ అయినట్లు తెలుస్తోందని అంటున్నారు.

ఈ సందర్భంగా... బౌన్సర్లకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ హెచ్చరికలు జారీ చేశారు. ఇందులో భాగంగా... బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకున్నా, మిస్ బిహేవ్ చేసినా వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. పబ్లిక్ ను ఎక్కడైనా తోసినట్లు కనిపిస్తే తాటతీస్తామని.. దీనిపై పూర్తి బాధ్యత సప్లై ఏజన్సీలదేనని.. బౌన్సర్ల తీరుపై సెలబ్రెటీలూ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికలు.. ఇద్దరు పిల్లల నిబంధనపై కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ బిల్లులో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేస్తారని చాలా మంది భావించారు. ఈమేరకు వచ్చిన ప్రతిపాదనను కేబినెట్ సబ్‌కమిటీ తిరస్కరించింది. నిబంధన కొనసాగిస్తూ.. పంచాతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.

**మార్పు లేకుండా సవరణ బిల్లు..**

ప్రస్తుతం ఇద్దరు పిల్లలు ఉన్నవారు మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు. అంతకన్నా ఎక్కువ మంది ఉంటే అనర్హులు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిబంధనను మార్చాలని, ఈమేరకు పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులో ప్రతిపాదన చేర్చాలని చాలా మంది కోరారు. అయితే ఈ ప్రతిపాదనను రాష్ట్ర కేబినెట్ తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీరాజ్‌ను ఆదేశించింది. దీంతో నిబంధన మార్చకుండానే శాసన సభలో గురువారం(డిసెంబర్ 20న) పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సభ దానికి ఆమోదం తెలిపింది.

**1994 నుంచి నిబంధన..**

కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే 1994లో ఇద్దరికన్నా ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరికన్నా ఎక్కువ సంతానం ఉన్నవారికి కూడా పోటీ చేసే అవకాశం కల్పించాలని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఈమేరకు కొంత మంది మంత్రులు కూడా హామీ ఇచ్చారు. ఈమేరకు చట్ట సవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని కూఅ చేరారు. కానీ, దీనికి మంత్రి మండలి ఆమోదం తెలుపలేదు. రాష్ట్రంలో సంతానోత్పత్తిపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకించడంతో చట్ట సవరణ బిల్లులో సంతానం నిబంధన అంశాన్ని చేర్చలేదు. పాత నిబంధననే కొనసాగిస్తూ బిల్లు ప్రవేశ పెట్టారు.

**విలీనానికి ఆమోదం..**

ఇక చట్ట సవరణ ద్వారా హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న 51 గ్రామ పంచాయతీలు సమీప మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో విలీనానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మిగతా ప్రాంతాల్లో 80 గ్రామాల విలీనానికి సైతం ఆమోదం లభించింది. వికారాబాద్ జిల్లా పరిగి, మహబూబ్‌నగర్ జిల్లా కేసముద్రంలో కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు, సమీప గ్రామాల విలీనం, మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ ఏర్పాటుకు సమీప గ్రామ పంచాయతీల విలీనం, కరీంనగర్ నగరపాలక సంస్థ విస్తరణ, గ్రామాల విలీనం, మంచిర్యాల నగర పాలక సంస్థ ఏరాపటు, సమీప గ్రామాల విలీనం. నార్సింగి మున్సిపాలిటీలో జన్వాడ పంచాయతీ విలీనం, శంషాబాద్ నగరపాలికలో శంకరాపురం పంచాయతీ విలీనం ప్రతిపాదన ఆమోదం పొందాయి.

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com

# బాపుకు ఏమైంది..?

## బేటా మీద కేసు పెట్టినా కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదు?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): నాడు మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశంతోనే నిధులు కేటాయించినట్లు అప్పటి ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్‌కుమార్ తెలిపారు. దీంతో కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. పూర్వపరాలు పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతి ఇచ్చారు. దీంతో ఏసీబీ వెంటనే కేసు నమోదు చేసింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కొన్ని గంటల్లోనే రంగంలోకి దిగిన ఈడీ ఎఫ్ఐఆర్ కాపీతోపాటు డాక్యుమెంట్లు ఇవ్వాలని ఏసీబీకి లేఖ రాసింది.

మరోవైపు కేటీఆర్ ఎఫ్ఐఆర్ కొట్టేయాలని హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు కేటీఆర్‌కు పది రోజులు ఉపశమనం కల్పించింది. విచారణ కొనసాగించాలని అనుమతి ఇచ్చింది. 48 గంటల్లోనే ఈ వ్యవహారాలన్నీ చకచకా జరిగాయి. అయినా కేటీఆర్ తండ్రి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం నోరు మెదపడం లేదు. ఫామ్‌హౌస్ వీడి బయటకు రావడం లేదు. ఎన్నికల్లో గడిచిన ఏడాది కాలంలో ఒక్క రోజు మాత్రేమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. తర్వాత ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. దీంతో కేసీఆర్‌కు ఏమైంది అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. క్యాడర్‌లో కూడా ఈ ప్రశ్నలకు సమాధానం లేక గందరగోళం నెలకొంది.

**తనకు సంబంధం లేదన్నట్లు..**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంలో కేసీఆర్ పాత్ర కీలకమైనది. అందుకే తెలంగాణ ప్రజలు 2024, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ సారథ్యంలోని గులాబీ పార్టీని గెలిపించారు. దాదాపు పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్.. 2023 ఎన్నికల్లో పార్టీని గెలిపించలేదు. దీంతో ప్రతిపక్షానికి పరిమితమయ్యారు. ఓడిపోగానే తెలంగాణతో, తెలంగాణ ప్రజలతో తనకు సంబంధం లేదన్నట్లు ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. రాష్ట్రంలో ఏం జరిగినా స్పందించడం లేదు. చివరకు తన కొడుకు కేటీఆర్‌పై కేసు నమోదు చేసినా స్పందించలేదు. తనను గెలిపించిన ప్రజల తరఫున మాట్లాడేందుకు కూడా అసెంబ్లీకి రావడం లేదు.

**ఎందుకీ మౌనం?:**

కేటీఆర్ అరెస్ట్ అయ్యే పరిస్థితి వచ్చినా.. ఏసీబీ, ఈడీ రెండూ ఫార్ములా ఈరేసు కేసుపై ఆరా తీస్తున్నా.. కేసీఆర్ మౌనం వీడడం లేదు. కోర్టు పది రోజుల గడువు ఇచ్చింది. పది రోజుల తర్వాత కేటీఆర్ అరెస్టు కావడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈమేరకు ఏసీబీ చర్యలు చేపడుతోంది. మరోవైపు ఈడీ కూడా తమ కస్టడీలోకి తీసుకునే అవకాశం ఉంది. దీంతో వ్యవహారం మరింత ముదిరే అవకాశం ఉంది. ఇది రూ.56 కోట్ల స్కామ్ కాదని, రూ.600 కోట్ల స్కామ్ అని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించడం, అసెంబ్లీ వేదికగానే ఆరోపించడంతో కేటీఆర్‌కు ఉచ్చు బిగించాలన్న ఆలోచనలో రేవంత్ సర్కార్ ఉందన్నది స్పష్టమైంది. అయినా కేసీఆర్ నోరు మెదపడం లేదు.

**నాడు కూతురు విషయంలోనూ..**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితను ఈడీ అరెస్టు చేసిన సమయంలో కూడా కేసీఆర్ స్పందించలేదు. మీడియా ముందు మాట్లాడలేదు. కనీసం ఖండించలేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో నేతలతో నిర్వహించిన మీటింగ్‌లో మాత్రమే కడుపు తరుక్కుపోతుందని అన్నారు. తాజాగా కేటీఆర్ వ్యవహారంలోనూ అలాగే ఉన్నారు. తండ్రే స్పందించకపోతే పరిస్థితి ఏంటి అని గులాబీ నేతలు గుసగుసలాడుతున్నారు.

# రాహుల్ గాంధీకి షాక్..

## సమన్లు జారీచేసిన యూపీ కోర్టు

మొదటి పేజీ తరువాయి

న్యూ ఢిల్లీ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన కోరు జనవరి 7న విచారణకు హాజరుకావాలని రాహుల్ గాంధీకి నోటీసులు జారీచేసింది.

వాస్తవానికి ఈ పిటిషనను ప్రజాప్రతినిధులు కోర్టులోనే ముందు దాఖలు చేయగా.. దానిని తిస్కరించింది. దీంతో పంకజ్ పాఠక్ జిల్లా కోర్టుకు వెళ్లారు. పిటిషనర్ పాఠక్ మాట్లాడుతూ.. 'అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కులగణనపై చేసిన వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధానికి దారి తీసేలా ఉన్నాయి అందుకే ఆ వ్యాఖ్యలపై తొలుత ప్రజాప్రతినిధులు కోర్టులో కేసు వేశాం అక్కడ పిటిషన్ కొట్టివేశారు. దీంతో బరలీ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు జారీ చేసింది వచ్చే ఏడాది జనవరి 7న హాజరుకావాలని ఆదేశించింది' అని తెలిపారు

మరోవైపు అంబేద్కర్ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాయి ఇది రాజ్యాంగంపై దాడేనని, బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలు బాబా సాహెబ్ అంబేద్కర్ను అవమానించారని రాహుల్ ఆరోపించారు. ఈ ఘోర తప్పిదాలను భారత్ క్షమించబోదని, దీనిపై అమిత్ షా క్షమాపణలు చెప్పి రాజీనామా చేయాలని ఆయన కోరారు ఈ అంశంపై దేశవ్యాప్తంగా శనివారం కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు చేపట్టాయి. ఇదే అంశంపై పార్లమెంట్ వద్ద చేపట్టిన అందోళన కాంగ్రెస్, బీజేపీల మధ్య తోపులాటకు దారితీసింది ఈ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలకు గాయపడగా రాహుల్ గాంధీపై ఫిర్యాదుతో కేసు నమోదయ్యింది.

## రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా

### - జగపతి బాబు

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణిస్తే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు జగపతి బాబు స్పందించారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించానని బయటపెట్టారు. కానీ ఈ విషయాన్ని తానెక్కడ పబ్లిసిటీ చేసుకోలేదని వివరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు.

" సినిమా షూటింగ్ ముగించుకుని ఊరి నుంచి రాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లానని జగపతిబాబు ఆ వీడియోలో తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడి తండ్రి, సోదరిని పలకరించాలని అనిపించి అక్కడికి వెళ్లానని చెప్పారు. అందరి ఆశీస్సులతో త్వరగానే బాలుడు కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది ఆ కుటుంబమే కాబట్టి తన వంతుగా సపోర్టు చేయాలని అనుకున్నానని తెలిపారు. కాకపోతే దాన్ని పబ్లిసిటీ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియలేదని అన్నారు. దానిపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ వీడియో పెడుతున్నానని చెప్పారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయంలో సినీ ప్రముఖులపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. జైలు నుంచి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు సినిమా వాళ్లు ఇంటి ముందు క్యూ కట్టారని మండిపడ్డారు. అల్లు అర్జున్‌కు కాళ్లు పోయాయా? చేతులు పోయాయా? కిడ్నీలు పాడయ్యాయా? ఎందుకు ఆయన్ను పరామర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఒక ప్రాణం పోతే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని మండిపడ్డారు. ఇది సిగ్గుపడాల్సిన విషయమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తర్వాత మంత్రులు, కాంగ్రెస్ నాయకులు కూడా సినీ ఇండస్ట్రీపై రెచ్చిపోయి కామెంట్లు చేశారు. ఈ క్రమంలోనే జగపతి బాబు క్లారిటీ ఇస్తూ వీడియో పెట్టడం గమనార్హం.

## ఇంటిపై దాడి.. అల్లు అరవింద్ స్పందన

హైదరాబాద్ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఓయూ జెఏసి విద్యార్థుల పేరుతో కొందరు ఆందోళనకారులు అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన విషయం తెలిసిందే. ఆ ఆందోళనకారులని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిపై తాజాగా అల్లు అరవింద్ రియాక్ట్ అయ్యారు. ఆయన ఏమన్నారంటే..

సంధ్య థియేటర్ ఘటనపై ఓయూ జెఏసి విద్యార్థుల పేరుతో కొందరు అల్లు అర్జున్ ఇంటిలోకి చొరబడి.. పూల కుండీలను విరగ్గొట్టారు. అక్కడున్న సిబ్బందిపై చెయ్యి చేసుకుంటూ.. అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోన్న విషయం తెలిసిందే. ఇలా అల్లు అర్జున్ ఇంటిముందు ఆందోళన చేపట్టిన ఆందోళనకారులని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. ఈ ఘటనపై అల్లు అరవింద్ రియాక్ట్ అయ్యారు.

ఆయన మాట్లాడుతూ.. "మా ఇంటి వద్ద జరిగిన ఘటన అందరూ చూశారు. మా ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చి, ఆందోళన చేపట్టిన వారిపై కేసులు నమోదు చేశారు. మా ఇంటి దగ్గర ఎవరు గొడవ చేసినా పోలీసులు వాళ్ళను తీసుకెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. ఎవరు కూడా ఇలాంటి దుశ్చర్యలు ప్రేరేపించకూడదు. ప్రస్తుతం ఈ అంశంపై సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే సంయమనం పాటిస్తున్నాం. దయచేసి అందరూ అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని తెలిపారు.

# హైదరాబాద్‌లో కుప్పకూలుతున్న రియల్ ఎస్టేట్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): గత ఏడాది ఇదే త్రైమాసికంలో అమ్ముడైన 1,37,225 యూనిట్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ. ఢిల్లీ ఎన్సి ఆర్ లో మాత్రమే అమ్మకాలు గణనీయంగా పెరిగాయని చెబుతున్నారు. ఇళ్ల అమ్మకాలు పడిపోయిన నగరాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలిచింది.

అక్టోబర్ డిసెంబర్ మధ్య తెలంగాణ రాజధాని హైదరాబాదులో కేవలం 12,682 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో అమ్ముడైన 24,044 యూనిట్ల నుండి 47 శాతం తగ్గుదలగా చెప్పొచ్చు. అలాగే సిలికాన్ సిటీ బెంగళూరులో ఇళ్ల అమ్మకాలు 13 శాతం తగ్గాయి. చెన్నైలో 9 శాతం తగ్గాయి. బేస్ రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇళ్ల అమ్మకాలు తగ్గాయని ప్రాప్ ఈక్విటీ సీఈఓ, వ్యవస్థాపకుడు సమీర్ జసుజా అన్నారు. పండుగ సీజన్ కారణంగా మూడవ త్రైమాసికంతో పోలిస్తే రెండవ త్రైమాసికంలో అమ్మకాలు పెరిగాయని ఆయన అన్నారు. ఐతే నిర్మాణంలో ఉన్న ఇళ్లతో పోలిస్తే రెడీమేడ్ ఇళ్ల ధరలు కొంచెం ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితిలో బిల్డర్లు తక్కువ ధరలకు అమ్ముతున్నారు. ఇల్లు కొనాలనే తమ కలను నెరవేర్చుకోవాలనుకునే వారికి ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు. అలాంటి వారికి బిల్డర్లు ప్రత్యేక ఆఫర్లను కూడా ప్రకటిస్తున్నారు. చెల్లింపులు చేయడంలో కూడా వారు సౌకర్యాన్ని అందిస్తున్నట్లు సమాచారం.

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇళ్ల విక్రయాలు 47శాతం తగ్గొచ్చని అంచనా వేసింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో 24,044 ఇళ్ల అమ్మకాలు జరిగితే ప్రస్తుత ఏడాది 12,682 యూనిట్లకు పరిమితం కావొచ్చు. బెంగళూరులో ఇళ్ల విక్రయాలు 13 శాతం తగ్గి 17,276 యూనిట్ల నుంచి 14,957 యూనిట్లకు దిగివచ్చే అవకాశం ఉంది. చెన్నైలో 4,673 యూనిట్ల నుంచి తొమ్మిది శాతం మేర శాతం తగ్గి 4,266 యూనిట్లకు చేరుకోవచ్చు. కోల్‌కతాలో అమ్మకాలు 33శాతం తగ్గి 5,653 నుంచి 3,763 యూనిట్లకు తగ్గిపోవచ్చు. ముంబైలో గృహ విక్రయాలు 13,878 యూనిట్ల నుంచి 27శాతం పతనమై 10,077 యూనిట్లుగా ఉండొచ్చు. నవీ ముంబై పరిధిలో 13శాతం విక్రయాలు తగ్గే ఛాన్స్ ఉంది. కాగా 2023%-%24 డిసెంబర్ త్రైమాసికంలో 8,607 ఇళ్లు అమ్ముడయ్యాయి. ఈ ఏడాది 7,478 గృహాలకు పరిమితం కావచ్చు. పుణేలో ఇళ్ల అమ్మకాలు 24 శాతం తగ్గే చాన్స్ ఉంది. ఇన్వెస్టర్ల నుంచి భారీ డిమాండ్ కారణంగా ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో గురుగ్రాం పరిధిలో లగ్జరీ ఇళ్లకు కొన్నేళ్లుగా డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ ఏడాది అక్టోబర్-డిసెంబర్ మధ్య 12,915 ఇళ్ల అమ్మకాలు జరిగే అవకాశం ఉంది. గతంతో పోల్చుకుంటే 25శాతం అమ్మకాలు పుంజుకోవచ్చు.

# టోల్ రుసుము శాశ్వతం కాదు

న్యూఢిల్లీ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మౌలిక వసతుల ప్రాజెక్టుల అమల్లో అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని నొక్కి చెబుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. టోల్ రుసుము వసూలు శాశ్వత ప్రక్రియ ఏమీ కాదని స్పష్టం చేసింది. దాన్ని నిరంతరం వసూలు చేస్తామంటే అది నిరంకుశత్వం కిందకే వస్తుందని తెలిపింది. ఈ ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనానికి ఉద్దేశించినవే తప్ప ప్రయివేటు సంస్థలు లాభాలు ఆర్జించడానికి కాదని తెలిపింది. ప్రజానీకంపై భారం మోపుతూ అన్యాయంగా ఇతరులకు లాభాలు వచ్చేలా సహకరిస్తామంటే అనుమతించబోమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం శుక్రవారం వెలువరించిన తీర్పులో తెలిపింది. డిల్లీ-నోయిడా డైరెక్ట్ (డీఎన్‌డీ) ఫ్లై వేపై టోల్ రుసుము వసూలు విషయమై కుదిరిన ్రాయితీ ఒప్పందాన్ని 2016లో అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ నోయిడా టోల్ బ్రిడ్జి కంపెనీ(ఎన్‌టీబీసీ) సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. విచారణ జరిపిన ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అసలు రాయతీ ఒప్పందమే లోపభూయిష్టంగా ఉందని తెలిపింది.

ఉత్తమ నిబంధన ఏమిటంటే... ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునే విధానాలు, నిబంధనలను ప్రభుత్వం రూపొందించాలి. అవి నిజంగా ప్రజలకు ప్రయోజనం కలిగించాలి. వాటి ద్వారా ఎవరూ అనుచిత లబ్ధి పొందకూడదు. ప్రజానీకానికి ఇబ్బంది పెట్టి ప్రజల ఆస్తి ద్వారా ఎవరూ అక్రమ లాభాలు పొందకూడదు. అవసరమైన ప్రజా మౌలిక సదుపాయాలను కల్పించిందన్న కారణంతో ప్రజలు వందలాది కోట్ల రూపాయలు ఎన్‌టీబీసీఎల్, ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థలకు చెల్లించేలా చేశారు. రుసుము రూపంలో ఆ ఫ్లై వేకు అయిన ఖర్చును ఎన్‌టీబీసీఎల్ తిరిగి వసూలు చేసుకుంది. లాభాలు కూడా ఆర్జించింది. అందువల్ల ఇంకా ఫీజు/టోల్ వసూలు చేయకుండా హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంలో తప్పేమీ లేదు అని పేర్కొంది.

రాయితీ ఒప్పందంలోని 14వ ఆర్టికల్‌లో... టోల్‌ను శాశ్వత ప్రాతిపదికన వసూలు చేసుకోవచ్చన్న అర్థం వస్తుండడంతో దాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో కూడా హైకోర్టు నిర్ణయంతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. ్రరీప్రజాప్రయోజనం అత్యధికంగా ఉండే ప్రాజెక్టులు చేపట్టే సమయంలో అధికారులు ఏకపక్ష వైఖరికి దూరంగా ఉండాలి. న్యాయమైన, పారదర్శకతతో కూడిన స్పష్టమైన వి?ధానాన్ని అమలు చేయలి. ఈ కేసులో ప్రభుత్వం అలా ంటి ప్రయత్నం చేసినట్టు కనిపించలేదు. టెండర్ల జారీ, పోటీదార్ల నుంచి కాంపిటీటివ్ బిడ్స్ ఆహ్వానించడంలో ఏ చొరవ చూపించలేదు. ప్రాజెక్టు పనులు పూర్తయినప్పటికీ అవినీతి నిరోధక చట్టం కింద దర్యాప్తు జరిపేందుకు తగిన కేసే' అని పేర్కొంది. యూపీ, నోయిడా, ఇతర అధికారులను తప్పుపట్టింది.





# తెలంగాణ

## కాంగ్రెస్ యువజన సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): సెమీ క్రిస్మస్ సంబరాలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జావిద్ భాయ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు వేజెండ్ల సాయి కుమార్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్ ఖమ్మం యూత్ ఆర్కే వైరా అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నిప్పు తదితరులు పాల్గొన్నారు క్రిస్మస్ సోదరులకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేసినారు.

## మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద విగ్రహనికి నివాళులు అర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



పర్వతగిరి,22డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) 10వ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఉన్న విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,కాక వెంకటస్వామి కుమారులు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్,మనుమడు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ లతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల నివాళు లర్పించినారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేసిన 10వ వర్ధంతి సంస్కరణ సభ కార్యక్రమంలోపాల్గొన్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ కాక వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత. ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం అందించిన త్యాగాలు, నాయకత్వం ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల వెంకటస్వామి పేరుగాంచి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమంగా వారి అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ తనదైన శైలిలో పేద ప్రజలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లిన గొప్ప మహనీయుడు కాక వెంకటస్వామి అని కొనియాడారు.

## ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టులను ఆవిష్కరించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్




ఖమ్మం, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈనెల 31వ తారీఖు టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్, ఫుడ్ స్టాల్స్, ఫన్ ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మన్స్, లైవ్ దాండియా పెర్ఫార్మన్స్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ప్రాంక్స్ ఉపేందర్, సాయి కళ్యాణ్, నజీర్, ఖమ్మం అప్డేట్స్ పవన్, బలరాం, దీపక్, ప్రవీణ్, గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్అభివృద్ధికి కృషి చేయండి - మంత్రి తుమ్మల




ఖమ్మం, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఈరోజు క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు గారు, లకావత్ సైదులు గారు నాయకులు సాధు రమేష్ రెడ్డి, పాలెపు వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రావుల సమ్మయ్య ముదిరాజ్ పార్తివ దేహనికి నివాళులు అర్పించిన -కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు



పర్వతగిరి, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఆదివారం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు రావుల సమ్మయ్య ముధిరాజ్ అనారోగ్యంతో మృతి చెందగ కుటుంబ సభ్యులను ఓదార్చి పార్ధివ దేహనికి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమం లో పర్వతగిరి డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,మాజీ వార్డు సభ్యురాలు తుంగ ఈశ్వరమ్మ, సినీయర్ నాయకులు నరెడ్ల సూరయ్య,వర్ధినేని సతీష్ రావు, అజయ్‌రావు, వంగ సాయికృష్ణ, రావుల రాజు,కరిమిల్ల సోమేశ్వరావు, నిరట్టి వెంకన్న ,నూనె చంద్రు, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్దన్ నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ చర్చ్ గుట్టల బజార్ నందు పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



ఖమ్మం, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు శ్రీ తెలపనేని అంతోని ఈ యొక్క కార్యక్రమాన్ని ఖమ్మం పితాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం. ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనంద దాయకము అని పేర్కొన్నారు. అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్, కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మండలంలోని జగన్నాథపల్లి దుబ్బ తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేదావత్ మంగీలాల్ కుమారుడు సుమన్ ఉమాదేవి వివాహం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీమంత్రి, పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్‌పార్టీ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన బొమ్మినేని రవీందర్‌రెడ్డి కుమార్తె కీర్తి రెడ్డి-సందీప్ రెడ్డి వివాహం తొర్రూర్ రామ ఉపేందర్ గార్డెన్ లో జరగగా వివాహ వేడుకలలో మాజీమంత్రి పాలకుర్తి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూ, వరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఎస్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతకుల సుధాకర్‌రెడ్డి, దేదావత్ విజయ్ ,జగన్, హరి, ఎల్లస్వామి, మేఘ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సంజయ్ రామస్వామిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి



రాయపర్తి, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు గారే బిక్షపతి సోదరుడు గారే రఘుపతి-దీపా దంపతుల ఏకైక కుమారుడు గారే సంజయ్ రామస్వామి మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని చిరంజీవి సంజయ్ రామస్వామిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బొమ్మేర కళ్యాణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, మండల పార్టీ ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్,ఎండీ మహామూద్,ఎండీ రఫి, ఉల్లెంగుల నర్సయ్య,చిర్ర మల్లయ్య,ఐ రెడ్డి ఎల్లా రెడ్డి, గారే ఉపాల్ స్వామి, సాంబయ్య,మండల సోషల్ మీడియా అధ్యక్షులు బండి రాజేందర్,టౌన్ యూత్ అధ్యక్షులు పీరాని ప్రవీణ్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ లిఉబ్బని నవీన్, మండల నాయకులు కందుకూరి కృష్ణా, ఆకారపు శంకర్, దేదావత్ రామ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



హనుమకొండ, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): హనుమకొండ భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిచే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు.స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారుమోగింది ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం మరియు అయ్యప్పమాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.అయ్యప్ప పడిపూజ ముగిసిన వెంటనే పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వాములకు మరియు భక్తులకు అన్నదానం చేసారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభివందనాలు చేసారు.

## పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలి. ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల స్వర్ణోత్సవ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి స్పందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలను పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో పూర్వ విద్యార్థులు తమవంతు ఆర్థిక సహాయం అందించి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కూనూరు జిల్లా పరిషత్ పాఠశాల 1974లో ఏర్పాటు అయిందన్నారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి నుంచి నేటి వరకు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఈ స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.బాల్య స్మృతులు ఎంతో గొప్పవని అవి మరువలేనివి అని అన్నారు. కార్పస్ ఫండ్ ద్వారా పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, విద్య బోధనకు ఉపయోగపడే ఉపకరణాలు, విద్యార్థులకు ఉపయోగపడే ఇతర కార్యక్రమాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా కూనూరు పాఠశాలను తీర్చి దిద్దాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఫ్యాన్స్ ల్యాబ్ తో పాటు 12 కంప్యూటర్లను అందజేస్తానని తెలిపారు. విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడంతో పాటు వారిని అందులో నిష్ణాతులు చేస్తే పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ గంగిడి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నాగమళ్ళ అశోక్,నెల్లుట్ల వాసు, జితిన్, ఆకుల కుమార్, అజయ్ 1974 నుంచి 2024 యాభై సంవత్సరాలుగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు విద్యాభ్యాసించిన పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్ర

# చలాన్లు వసూల్ బండి సీజ్

## ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే- రోడ్డుపైనే చలాన్లు వసూలు- బండి సీజ్-
## -ఏపీ పోలీసులకు హైకోర్టు ఆదేశంలి





అమరావతి ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):
ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబరు వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది.

హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు.

రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని ఇది టంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనుకున కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది.కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది.

ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది కోర్టు. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్లు, సైన్‌బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది. చలాన్లు టలా వేస్తున్నారు? ఎలా వసూలు చేస్తున్నారు? చట్టం కఠినంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేంటీ? రోడ్లపై తనిఖీలకు ఏర్పాటు చేసిన టీంలు ఎన్ని? అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం విచారరణ మూడు వారాలు వాయిదా వేసింది.

# హాస్టల్ లోనే ఫార్మసి విద్యార్థి ప్రసవం



గుంటూరు,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): గుంటూరు కలెక్టర్, ఎస్పీ ఆఫీస్ కు కూత వేటు దూరంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలో 19 ఏళ్ల ఫార్మసీ విద్యార్థిని ఆడబిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారింది. ప్రకాశం జిల్లాకు దర్శికి చెందిన విద్యార్థిని హాస్టల్లోనే ప్రసవించడంతో అధికారులు జీజీహెచ్ కి తరలించారు. ఈఘటనపై కలెక్టర్ నాగలక్ష్మి హెచ్ డబ్ల్యూ ఓ జయప్రదను సస్పెండ్ చేసి విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. సమీప బంధువు గర్భానికి కారణమని సమాచారం.

# ప్రభుత్వాన్ని లెక్కచేయని వైన్ షాపులు



22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):
గవర్నమెంట్ యొక్క ఆదేశాలను డోంట్ కేర్ అంటున్న వైన్స్ షాప్ లు కోడి కూయకు ముందే తెరుచుకుంటున్న వైన్స్..అర్ధరాత్రి సమయం మరియు తెల్లవారుజామున కూడా గుంటూరులో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయిఅధికారులకు తెలిసే జరుగుతుందా లేక వారి దృష్టికి రాలేదా? కొన్నిచోట్ల అయితే ఏకంగా పర్మిట్ రూమ్స్ పెట్టేశారుప్రభుత్వం ఇంకా అనుమతి ఇవ్వకుండానే పర్మిట్ రూమ్స్ నడపడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుఇకనైనా అధికారులు మద్యం దుకాణాలపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల కోరుతున్నారు

# గొర్రెల బాధితులకు అండగా జంగా కృష్ణమూర్తి



పల్నాడు జిల్లా,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):
పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీ అలంకార్ థియేటర్ సమీపంలో అద్దంకి to నార్కెట్ పల్లి హైవే పై తెల్లవారు జామున గురజాల మండలం పులిపాడు నుంచి దాచేపల్లి వైపు వెళ్తున్న 150 గొర్రెలను హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న ప్రవేట్ ట్రావెల్ బస్సు ఢీ ఈఘటనలో 150 గొర్రెలు అక్కడికక్కడే మృతి, ఇద్దరు గొర్రెల కాపారులకి తీవ్ర గాయాలు అయ్యాయి, ఈ విషయం తెలుసుకొని హుటాహుటిన గుంటూరు నుండి సంఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించి అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తక్షణమే నష్టపరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరి మరియు ప్రభుత్వం నుండి కూడా తగినంత సహాయం అందెలా చేస్తాను అని తెలిపి మరియు తీవ్రంగా గాయపడిన గొర్రెల కాపరులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సరావుపేట మరియు గురజాల ప్రభుత్వ వైద్యాశాల అధికారులను ఆదేశించిన శాసనమండలి సభ్యులు, టి. టి. డి పాలకమండలి సభ్యులు శ్రీ జంగా కృష్ణమూర్తి గారు ఈ ఘటన పరిచలించిన వారు పల్నాడు జిల్లా SP శ్రీ శ్రీనివాసరావు గారు మరియు జిల్లా పశు సంవృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ Dr కాంతారావు గారు మరియు గామాలపాడు సర్పంచ్ శ్రీ జంగా సురేష్ గారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు...





నరసరావుపేట,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): నరసరావుపేట లోని బస్టాండ్ సమీప ప్రాంతంలో డి మార్ట్ దగ్గర అకస్మాత్తుగా పడిపోయిన ప్రయాణికున్ని అటుగా వెళుతున్న నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు చూసి వెంటనే కారులోంచి దిగి అపస్మార్క స్థితిలో పడిపోయి ఉన్న వ్యక్తి దగ్గరకు వెళ్లి వారికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్ తరలించి మానవత్వం చాటుకున్నారు ఇది చూసినటువంటి ప్రజలు ఎమ్మెల్యే పై ప్రశంస వర్షం కురిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యం..
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి




గుంటూరు,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఉమ్మడి కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన మాజీ మంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి విజయం తధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు శ్రీ జీవి ఆంజనేయులు గారు అన్నారు. గుంటూరు ఏటుకూరు రోడ్డు లోని వివాహ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన కృష్ణ- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశానికి ప్రభుత్వ చీఫ్ విపు జీవి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చిలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గారు, నక్క ఆనంద్ బాబు గారు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న డాక్టర్



చర్చికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం చేసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి లిగుంటూరు సంజీవయ్య నగర్ లో తెలుగు బాప్టిస్ట్ చర్చి సెమీ క్రిస్మస్ వేడుక కార్యక్రమం లో ముఖ్య అతిధిగా మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీదేవి గారు మాట్లాడుతూ..దేవుని పాటలకు చిన్నారులు నృత్యం బాగా చేశారు పేదరికం లో పిల్లలుగా పుట్టినవాళ్ళు నా లాగ పెద్ద స్థాయికి రావాలి అని ఆమె ఆశీర్వదించారు,మనం బాగా చదువుతే ఎవరైనా సరే మన దగ్గరకు వస్తారు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారు అని ఆ విషయాన్ని గుర్తు చేశారునీజమైన ప్రేమతత్వం కలిగిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు, ఈ రోజు సెమీ క్రిస్మస్ ఎందుకు చేసుకుంటున్నాము అంటే ఎక్కడైతే ఇద్దరు ముగ్గురు కుడి నా నామము పలుకుతారో వారి మధ్య వుంటారు నిజమైన ప్రభువైన ఏసుక్రీస్తు అని తెలియజేసారు.సంజీవయ్య నగర్ తెలుగు బాప్టిస్ట్ చర్చి నిర్మాణం నిమిత్తం 50,000 ఆర్థిక సాయం చేసిన ఉండవల్లి శ్రీదేవి గారికి తెచ్చి పాస్టర్ ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ mla మహ్మద్ నసీర్ అహ్మద్ గారు, తదితరులు పాల్గొన్నారు..

# KRTV రిపోర్టర్
## ఏడుకొండల్ పై దాడి

నరసరావుపేట ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ముటుకూరి .ఏడుకొండలు అనే వ్యక్తి పై దాడి చేసిన గుర్తు తెలియని వ్యక్తులు.ఎలక్షన్ సమయంలో ఏడుకొండల్ని మోసం చేసినటువంటి వ్యక్తులపై స్పందనలో ఫిర్యాదు చేయడం వలన ఆ వ్యక్తులు కక్షగట్టి దాడి చేయడం జరిగినది. గతంలో ఎం . శ్రీనివాసరెడ్డి, జల్లిపల్లి పరమేశ్వరరావు, బొగ్గవరపు శేషగిరిరావు, ఎస్ కె . నజీర్,ఏ వి ఎన్ . గుప్తా వీరిపై ఎలక్షన్స్ సమయంలో ఎస్పీ గారికి ఫిర్యాదు చేయటం వలన మా పైనే ఫిర్యాదు చేస్తావా అని వారు మనసులో పెట్టుకొని మేము వైసిపి వ్యక్తులు మని చెప్పి నరసరావుపేటకు చెందినటువంటి ఒక లాయర్ ను అలానే పై వారిలో వినుకొండకు చెందినటువంటి ఒక వ్యక్తి మరొక లాయర్ ను రాయపాడు గ్రామానికి చెందినటువంటి కొందరు వ్యక్తులను తీసుకొని వచ్చి నా పైన దాడి చేసి బెదిరించినారు. అప్పుడు నేను అచ్చం నాయుడు గారిని కలవడం జరిగినది ఎలక్షన్ అయిపోయిన తర్వాత చూద్దాం అని వారు చెప్పడం జరిగింది. ఈ విషయమై నేను మరల పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉండ టం వలన వారు చేసినటువంటి మోసం ఎక్కడ బయటపడుతుందోనని నన్ను ఏదో ఒక విధంగా అడ్డు తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారు. కావున నాయందు దయవుంచి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నది కనుక గత ప్రభుత్వంలో మోసపోయిన టువంటి వ్యక్తులను ఆదుకోవలసింది



# చంద్ర హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం




సాతులూరు,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):
సాతులూరు విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆత్మీయ ఆహ్వానం లో భాగంగా చంద్ర హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం సాతులూరు జడ్పీ హైస్కూల్లో ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు గారు, నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు గారు,బీజేపీ కన్వీనర్ రామకృష్ణ గారు,చంద్ర హాస్పిటల్,డాక్టర్ శరత్ చంద్ర గారు, హైకోర్టు అడ్వకేట్ నర్ర శ్రీనివాసరావు గారు,సాతులూరు సర్పంచ్ శోభారాణి గారు,మండల అధ్యక్షులు బండారపల్లి సత్యనారాయణ గారు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జనవరి 2న ఏపీ కేబినెట్ భేటీ.

అమరావతి ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ప్రజలకు టీడీపీ కూటమి సర్కారు నూతన సంవత్సరం కానుక అందించబోతోందా.. కొత్త ఏడాదిని పురస్కరించుకుని కొత్త పథకం అమలుకు సిద్ధమైందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. జనవరి 2వ తేదీన సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ జరగనుంది. అమరావతిలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు విషయాలపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధామ్యాలైన పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణంతో పాటుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఈ క్రమంలోనే ఉచిత బస్సు ప్రయాణం అమలుపై మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో.. హెూం మంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సభ్యులుగా కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఈ మంత్రివర్గ ఉప సంఘం.. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్న రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తున్నారు. ఆయా రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలను పరిశీలించిన మీదట కేబినెట్ సబ్ కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. అయితే మంత్రివర్గ సమావేశంలోగా ఈ నివేదిక సమర్పిస్తే.. జనవరి 2న జరిగే ఏపీ కేబినెట్ భేటీలో దీనిపై చర్చించే అవకాశం ఉంది. అన్నీ కుదిరితే సంక్రాంతి కానుకగా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి రావచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదే సమయంలో గత టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన రంజాన్, సంక్రాంతి, క్రిస్ మస్ కానుకలను తిరిగి ప్రారంభిస్తామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఇటీవల వెల్లడించారు. మంత్రివర్గ భేటీలో దీనిపైనా చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



KR TV మన క్రాంతి
సోమవారం 23 డిసెంబర్ 2024

# మెదక్ చర్చికి 100 ఏళ్ళు

- వందేళ్ల పండగకు ముస్తాబవుతున్న మెదక్ చర్చి
- 23న శతాబ్ది చర్చి నిర్మాణ ప్రదాత చార్లెస్ వాకర్ పాస్నెట్ రక్తసంబంధీకుల రాక
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈ చర్చి వల్లే 'మెదక్'కు ఆ పేరు
- మూడు గవాక్షాలు, పలు రంగుటద్దాలతో నిర్మాణం






**(క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)**

ఆసియా ఖండంలోనే అత్యంత పురాతన చర్చి.. ప్రపంచంలోని రెండో అతి పెద్ద ఎత్తైనదిగా గుర్తింపు పొందిన చర్చి.. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల సందర్శకులను ఆకట్టుకుంటున్న మెదక్ క్యాథెడ్రల్ చర్చికి 100 ఏళ్ళు పూర్తి అయ్యాయి. చారిత్రాత్మక వారసత్వ సంపదకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న ఈ కట్టడం నిర్మాణం జరిగి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆ విశేషాలు.

**అద్భుత కట్టడం**

మెదక్ క్యాథడ్రిల్ చర్చి అనేది ఓ అద్భుత కట్టడం..దీనికి ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా పేరుంది.. ఈ మెదక్ చర్చి 175 అడుగుల ఎత్తు..100 అడుగుల వెడల్పుతో కనిపించే ఈ చర్చిని భారతీయ, విదేశీ కళా నైపుణ్యాలు ఉన్నవారు నిర్మించారు. రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం,శిఖరం.. వందేళ్లు పూర్తైనా చెక్కు చెదరకుండా ఉండటం విశేషం. నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు ఆనాడు, భారతీయ పురాతన పద్ధతులను అనుసరించారు. రంగు రంగుల గాజు ముక్కలతో, చర్చి లోపలి భాగంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఏసుక్రీస్తు పుట్టుక, శిలువ వేయడం, ఆరోహణం ఇవన్నీ ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. విశేషం ఏంటి అంటే ఇవన్నీ ఒకే గాజుపై వేసినవి కాదు. ఇంగ్లండ్‌లో గాజు ముక్కలపై విడివిడిగా పెయింటింగ్ వేసి ఇక్కడికి తీసుకొొచ్చి అమర్చారు. ఇవి సూర్య కిరణాలు పడితేనే కనిపిస్తాయి.

అంటే ఉదయం 6 నుంచి సాయంత్రం 6 మధ్యే ఈ పెయింటింగ్స్ కనిపిస్తాయి. 6 గంటల తర్వాత ఫ్లడ్ లైట్స్ వేసి వెతికినా కనిపించవు. దీని వెనుక ఉన్న సైన్స్ అందరినీ అబ్బురపరుస్తుంది..ఇక ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. ఉత్తరం దిక్కున ఉన్న మూడో కిటికీపై అసలు సూర్య కిరణాలే పడవు. అయినా, అది ప్రకాశిస్తుంది. ఇక్కడి రాళ్లపై సూర్య కిరణాలు వక్రీభవనం చెంది ఆ కిటికీపై పడటం వల్ల ఇలా జరుగుతోందని నిపుణులు చెప్తున్నారు. చర్చి నిర్మాణంలో వాడిన మార్బుల్స్‌ను ఇంగ్లండ్, ఇటలీ నుంచి తీసుకొచ్చారు. చర్చి లోపల రీసౌండ్ రానివిధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు. శాంతికి, పవిత్రతకు నిలయమైన ఈ కెథడ్రల్ చర్చ్‌కు ఇంకా అనేక ప్రత్యేకతలున్నాయి. ఈ చర్చి నిర్మాణానికి కేవలం రాతి, డంగు సున్నాన్ని మాత్రామే వాడారు. పిల్లర్లు, భీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థనా మందిరాన్ని, శిఖరాన్ని నిర్మించడం నాటి పనితనానికి అద్దం పడుతోంది. 200 అడుగుల పొడవుతో సువిశాలమైన చర్చి చూపర్లను ఇట్టే కట్టిపడేస్తుంది.



**దుర్భరమైన పరిస్థితులలో దేవదూతలా**

**చార్లెస్ వాకర్ పాస్నెట్..**

అది మొదటి ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయం... తినడానికి తిండిలేక... చేద్దామంటే పని లేక ప్రజలు ఆకలితో నకనకలాడి అలమటిస్తున్న రోజులు. మరో బాధాకరమైన విషయం... అంటురోగాలతో జనం పిట్టల్లా నేలరాలి చనిపోతున్న దుర్భరమైన పరిస్థితులు అవి. పట్టెడన్నం దొరికితేనే పంచభక్ష్యపరమాన్నాలుగా భావించి పరమానంద పడుతున్న రోజులు. దుర్భర పరిస్థితులలో దేశంకాని దేశం నుండి ఖండంతరాలు దాటి సాక్షాత్తూ పరలోకం నుంచి ప్రభువు పంపిన దేవదూతలా వచ్చాడు చార్లెస్ వాకర్ పాస్నెట్. ఇంగ్లాండ్ దేశస్థుడైన ఆయన ముందుగా సికింద్రాబాద్‌లోని అప్పటి మిలటరి(ఆర్మీ) సేనకు నాయకుడిగా వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. అప్పటికే అమాయక ప్రజలనేకులు గత్తర వ్యాధితో మూకుమ్మడిగా చనిపోతున్నారు. ఈ పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ఉంది.

ఆకలితో ఎవరూ చనిపోకూడదని భావించిన చార్లెస్ వాకర్ పాస్నెట్ ఈ ప్రాంతంలో చర్చి నిర్మాణం తలపెట్టాడు. చర్చ్ నిర్మాణం కోసం దాదాపు 200 రకాల నమూనాలను తయారు చేశారట. వాటిలో ఏది ఉత్తమమైనదో తెలియక ఆందోళన చెందుతూ వాటన్నింటిని ముందు పెట్టుకుని మోకరిల్లి 'పరలోకదేవా ఇందులో ఏ నమూనా ప్రకారం నిర్మించాలో దారిచూపు' అంటూ ప్రార్థన చేయగా ఉన్నటుండి పెద్ద గాలి వచ్చి అందులోని 199 నమూనా కాగితాలు కొట్టుకుపోయి ఒకే ఒక్క నమూనా మిగిలిందట. అదే దైవ నిర్ణయంగా భావించి దాని ప్రకారం నిర్మించబడిందే ప్రస్తుత చర్చి అని పెద్దలు చెబుతున్నారు. నిర్మాణానికి తన వద్ద ఉన్న డబ్బు సరిపోక పోవడంతో స్వదేశంలో భిక్షమెత్తి మరీ నిర్మాణాన్ని పూర్తి చేశారు వాకర్.

1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం 1924 డిసెంబర్ 25న పూర్తైంది. పదేళ్ల పాటు సుమారు 12 వేల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలుపంచుకుని ఉపాధి పొందారు. ఈ చర్చి నిర్మాణం కోసం ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు. అయితే, ఇప్పుడు ఇక్కడ అంత స్థలం లేదని చెబుతున్నారు. అప్పట్లో ఈ చర్చి నిర్మాణానికి రూ. 14 లక్షలు ఖర్చు చేశారు. కొంత కాలం కిందట 2 కోట్లతో మరమ్మతులు చేశారు. క్రిస్మస్, గుడ్ ఫ్రైడే లాంటి పర్వదినాల్లో ఈ చర్చిని సందర్శించేందుకు విదేశీయులు కూడా వస్తుంటారు. సందర్శకుల్లో క్రైస్తవులే కాకుండా ఇతర మతస్థులు కూడా ఉంటారు.

**ఈ చర్చి వల్లే 'మెదక్'కు ఆ పేరు**

వేలాది మంది కూలీలతో పది సంవత్సరాలపాటు కొనసాగిన నిర్మాణం వల్ల కాలే కడుపులకు పట్టెడు మెతుకులు దొరికేవట. అప్పట్లో ఈ ప్రాంతానికి గుల్షనాబాద్ అని పేరు. వేలాది జనం చర్చి నిర్మాణంలో భాగస్వాములు కావటం కోసం తండోపతండాలుగా తరలి వెళ్లేవారట. వారిని చూసి ఎక్కడికి వెళు ్తన్నారని అడిగితే 'మెతుకు' కోసం పనికి వెళ్తున్నామంటూ చెప్పేవారట. దీంతో ఈ ప్రాంతం గుల్షానాబాద్ నుంచి మెతుకు సీమగా పేరుగాంచింది. అది కాస్తా రానురాను మెదక్‌గా రూపాంతరం చెందింది.

175 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఠీవిగా కనిపించే మెదక్ చర్చిని భారతీయ, విదేశీ కళానైపుణ్యాల మేళవింపుతో నిర్మించారు. రెండంతస్తుల్లో నిర్మించిన ఈ కట్టడం, శిఖరం.. వందేళ్లు పూర్తయినా చెక్కుచెదరకుండా ఉండటం విశేషం. నిర్మాణం పటిష్టంగా ఉండేందుకు భారతీయ పురాతన పద్ధతులను అనుసరించారు. చర్చి లోపల ప్రతిధ్వనులు వినిపించని విధంగా నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రశాంతతకు, పవిత్రతకు నిలయమైన ఈ చర్చికి ఇంకా అనేక ప్రత్యేకతలున్నాయి. చర్చి నిర్మాణానికి రాతి, డంగుసున్నాన్ని మాత్రమే వాడారు. పిల్లర్లు, బీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైనప్రార్థనా మందిరాన్ని, శిఖరాన్ని నిర్మించడం నాటి పనితనానికి అద్దం పడుతోంది. 200 అడుగుల ?ౖడవుతో సువిశాలమైన చర్చి చూపరులను కట్టిపడేస్తుంది.%దఎతీ౧దఎతీ౧%ఈ చర్చి నిర్మాణం కోసం ఆరో నిజాం 1000 ఎకరాల భూమిని కేటాయించారు. సుమారు 14 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. కొంతకాలం కిందట 2 కోట్లతో మరమ్మతులు చేశారు. క్రిస్మస్, గుడ్ ఫ్రైడే లాంటి పర్వదినాల్లో ఈ చర్చిని సందర్శించేందుకు విదేశీయులు కూడా వస్తుంటారు. సందర్శకుల్లో క్రైస్తవులే కాకుండా ఇతర మతస్థులు కూడా ఉంటారు.

**ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి**

ఆసియా ఖండంలోనే అద్భుతంగా నిర్మించిన ఈ చర్చి నిర్మాణం జరిగి ఈ డిశంబర్ 25 నాటికి 100 సంవత్సరాలు పూర్తి కానుంది. 25న క్రిస్మస్ కావడం వల్ల ఆ రోజున భక్తులప్రార్థనలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈనెల 23న శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చర్చిని ముస్తాబు చేస్తున్నారు. 23న పదిహేను మంది బిషప్‌లతో ఉదయం నుంచే ప్రత్యేక ఆరాధనలు జరుగుతాయి. ఇందులో భాగంగా మెదక్ పరిధిలోని ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో పలు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల కోసం చిత్రలేఖనం, నృత్యం తదితర పోటీలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు. అలాగే చర్చి నిర్మాణదాత చార్లెస్ వాకర్ పాస్నెట్ రక్త సంబంధీకులు సైతం హాజరు అవుతారని నిర్వాహకులు చెబుతున్నారు.

ఈ కట్టడాన్ని మూడు గవాక్షాలు, పలు రంగుటద్దాలతో నిర్మింపజేశారు. తూర్పున ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం, పడమర క్రీస్తును శిలువ వేసిన దృశ్యం, ఉత్తరాన క్రీస్తు పునరుత్థానుడై నిలిచిన దృశ్యాలు కనిపిస్తాయి. వీటిని తయారు చేసిన కళాకారులు ఇంగ్లాండ్ దేశానికి చెందిన ఫ్రాంకో ఓ, సాలిస్‌బర్‌లు. అంతే కాకుండా ఇవి సూర్యరశ్మివెలుతురులో (పగలు) మాత్రమే కనిపిస్తాయి. సూర్య అస్తమయం అయిందంటే కనిపించవు. ఈ నిర్మాణం 1914 నుండి 1924 డిశంబర్ వరకు 10 ఏళ్లపాటు జరుగగా డిశంబర్ 25న క్రిస్మస్ పర్వదినం రోజున ఆరంభించారు. ఈ చర్చిలో ఒకేసారి 5 నుంచి 6 వేల మంది కూర్చొని ప్రార్థనలు చేసుకోవచ్చు.



# ఆరోగ్య క్రాంతి



## చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు!



క్రాంతి న్యూస్ :ప్రస్తుతం చాలామంది కొలెస్ట్రాల్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. శరీరంలో ఎన్డీఎల్ కొలెస్ట్రాల్ ను చెడు కొలెస్ట్రాల్ గా చెబుతారు. ఇది మన రక్తనాళాలలో కొవ్వు నిల్వలను పెంచుతుంది. రక్తప్రసరణను నిరోధిస్తుంది. గుండెపోటుకు కారణం అవుతుంది. హెచ్ డి ఎల్ కొలెస్ట్రాల్ ను మంచి కొలెస్ట్రాల్ గా చెబుతారు. అయితే మన శరీరంలో ప్రస్తుతం ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ విపరీతంగా పెరుగుతుంది.

చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ చేసే ఆహారాలు

ఈ కొలెస్ట్రాల్ మనకు అనారోగ్యాలను తెచ్చిపెడుతుంది. చాలామందికి గుండెపోటు రావడానికి ఇది కారణమవుతుంది. మనం నిజ జీవితంలో తీసుకునే ఆహారంతో ఈ కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేయవచ్చు .కొన్ని రకాల ఆహార పదార్థాలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేయడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ప్రస్తుతం మనం వాటి గురించి తెలుసుకుందాం.

ఓట్స్ మరియు బార్లీ గింజలు

ఓట్స్ మరియు బార్లీ గింజలు మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను కంట్రోల్ చేయడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఓట్స్ మరియు బార్లీ గింజలలో బీటా గ్లూకాన్ అని ఒకరకమైన కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది.

కూరగాయలు, పండ్లతో చెడు కొలెస్ట్రాల్ కు చెక్

కూరగాయలు, ఆకు కూరలు, మరియు పండ్లలో కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే బోలెడు పోషకాలు ఉంటాయి కూరగాయలు పండ్లను తింటే గుండెజబ్బులు స్ట్రోక్స్ కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా ఉంటాయి వీటిల్లో కూడా కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది ఇవి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.

చిక్కుళ్ళు, బీన్స్, నట్స్ తో చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్

చిక్కుళ్ళు, బీన్స్ కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. చిక్కుళ్ళు, బీన్స్ లో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే నట్స్ ఎంతో గానే ఉపయోగపడతాయి. నట్స్ ను క్రమం తప్పకుండా తినడం వల్ల మన శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

సోయా ఉత్పత్తులతోనూ చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్

ఇక సోయా ఉత్పత్తులలో కూడా మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను, ట్రై గ్లిజరైడ్స్ ను తగ్గించే బోలెడు పోషకాలు ఉంటాయి. కనుక వీటిని మనం ఆహారంలో భాగంగా తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ ను కొంతమేరకు తగ్గించవచ్చు. మొత్తంగా చెడు కొలెస్ట్రాల్ కంట్రోల్ కోసం ఈ ఆహారాలు తినండి.

## డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం మంచిది



క్రాంతి న్యూస్ :సీజన్లవారిగా మనకు పలు రకాల పండ్లు లభిస్తుంటాయి. సీజన్లలో లభించే పండ్లను తింటే మనం ఆరోగ్యంగా ఉంటాం. చలికాలం సీజన్‌లోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లు మనకు బయట మార్కెట్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఇవి చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. లోపల తెలుపు లేదా పింక్ రంగులో ఉండే డ్రాగన్ ఫ్రూట్ పండ్లు మనకు లభిస్తున్నాయి. అయితే వీటిల్లో తెలుపు రంగు డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఎక్కువగా అందుబాటులో ఉంటాయి. అయితే వీటిని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. డ్రాగన్ ఫ్రూట్ చప్పగా ఉంటుంది. కానీ ఇది అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

బరువు తగ్గేందుకు..

డ్రాగన్ ఫ్రూట్‌ను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు సుమారుగా 60 క్యాలరీలు లభిస్తాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ ఫ్రూట్ చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువ తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. అలాగే ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు మెగ్నిషియం, ఐరన్, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ జ్వరం తగ్గుతాయి.

జీర్ణవ్యవస్థ పనితీరుకు..

డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. దీంతోపాటు మలబద్దకం తగ్గుతుంది. కనుక దీన్ని ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగం చేసుకోవాలి. ఈ ఫ్రూట్‌ను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలిగా అనిపించదు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫీనోలిక్ యాసిడ్లు, బీటా సయనిన్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే తీవ్రమైన వ్యాధులు వచ్చే రిస్క్ తగ్గుతుంది.

వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..

డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సాగేగుణాన్ని పొందుతుంది. ఫలితంగా వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. అలాగే ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన బీటా సయనిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల తరచూ ఈ పండ్లను తింటే రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఈ సీజన్‌లో ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి..



క్రాంతి న్యూస్ : చలికాలంలో సహజంగానే మనల్ని శ్వాసకోశ సమస్యలు ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు చాలా చల్లగా ఉంటుంది. దీనికి తోడు వాతావరణం కూడా ఎల్లప్పుడూ చల్లగా ఉంటుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. కనుక ఈ సీజన్‌లో మనం ఇలాంటి రోగాల నుంచి సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్ ను పెంచుకోవాల్సి ఉంటుంది. అందుకు గాను డైట్‌లో పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక చలికాలంలో మన ఇమ్యూనిటీ పవర్‌ను పెంచే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

బ్రోకలీ, బాదంపప్పు..

బ్రోకలీలో విటమిన్ సి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. బ్రోకలీని పెనంపై కాస్త వేయించి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. రోగాలను రానివ్వదు. కనుక చలికాలంలో బ్రోకలీని తీసుకోవడం మరిచిపోకండి. అలాగే ఈ సీజన్‌లో బాదంపప్పును కూడా తినవచ్చు. ఈ పప్పులో విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతాయి. రోజూ గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టి తింటుంటే ప్రయోజనం ఉంటుంది. వీటిని చలికాలంలో సాయంత్రం సమయంలో చక్కని స్నాక్స్‌లా కూడా తినవచ్చు.

పాలకూర, చిలగడదుంపలు..

పాలకూరలో అనేక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తాయి. పాలకూరను సూప్‌లలో వేసి తినవచ్చు. లేదా కాస్త వేయించి తినవచ్చు. దీంతో పాలకూరలో ఉండే పోషకాలను మనం పొందవచ్చు. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా సమృద్ధిగానే లభిస్తాయి. కనుక వీటిని తిని కూడా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఈ దుంపల్లో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. చిలగడ దుంపలను నేరుగా తినవచ్చు. జీర్ణం కావు అనుకుంటే కాస్త నెయ్యి వేసి ఉడికించి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి.

పసుపు, వెల్లుల్లి..

పసుపును మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. అయితే దీన్ని పాలలో కలుపుకుని తాగితే మేలు జరుగుతుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. పాలలో పసుపు కలుపుకుని తాగితే రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. అలాగే శరీరంలోని వాపులు, నొప్పులు సైతం తగ్గుతాయి. కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అదేవిధంగా వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణను అందిస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా ఈ సీజన్‌లో అధికంగానే తీసుకోవాలి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల చలికాలంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

# దివ్యాంగురాలు పై బలాత్కార ప్రయత్నం

- కామాంధుడి నుంచి తప్పించుకున్న అవివాహిత దివ్యాంగురాలు
- ఏడూళ్ల బయ్యారం పోలీసులకు ఫిర్యాదు
- ఇద్దరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు



పినపాక, 22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): మతిత్థిమితం లేని ఓ దివ్యంగురాలిపై ఆ కామాంధుడి కళ్ళు పడ్డాయి. ఎన్ని రోజుల నుంచి పథకం పన్నాడో కానీ ఆ దుర్మార్గుడు ఏకంగా ఓ మనిషిని కాపలాగా పెట్టి ఆ దివ్యంగురాలిపై బలాత్కారం చేసే ప్రయత్నం చేయబోగా భయంతో కేకలు పెట్టుకుంటూ వెళ్లి తన తండ్రికి రోదిస్తూ చెప్పింది. బాధితురాలి తల్లిదండ్రులు, ఏడుల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం చేగర్షల పంచాయతీ చేగర్షల గ్రామానికి చెందిన దంపతులు కల్లు వృత్తిని ఆధారంగా చేసుకొని జీవనం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో రోజువారిలానే ఆ కల్లుగీత కార్మికుడు శనివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో తాటి చెట్లకు వెళ్లడం జరిగింది. దీనిని అదునుగా చూసుకొని అదే గ్రామానికి చెందిన తోట దుర్గయ్య(50) అనే కామాంధుడు మరో వ్యక్తి ముక్కెర శ్రీను అనే వ్యక్తిని కాపలాగా పెట్టి మరీ పథకం ప్రకారం ఆ కళ్ళు గీత కార్మికుని ఇంట్లోకి చొరబడి దివ్యాంగురాలు నిర్భయ (బాధితురాలి పేరు కాదు) (23) పై చెయ్యి పట్టుకుని శారీరకంగా బలవంతం చేయబోయే ప్రయత్నం చేశాడు. ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ఆ మానసిక దివ్యాంగురాలు భయంతో కేకలు పెట్టుకుంటూ, తన ఇంటికి కొద్ది దూరంలో తాటికల్లు తీస్తున్న తన తండ్రి దగ్గరికి వెళ్లి భయంతో రోధించింది. వెంటనే ఆ దివ్యాంగురాలి తండ్రి ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ కామాంధున్ని, అందుకు సహకరించిన మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. కాగా దివ్యాంగురాలిపై బలాత్కార ప్రయత్నం చేయబోయిన కామాంధున్ని కాపలాగా ఉన్న మరో వ్యక్తిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు బూర సోమేశ్వరరావు గౌడ్, ఉమ్మడి పినపాక మండలాల గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బిగ్ బాస్ గౌతం కృష్ణకు అభినందనలు



హనుమకొండ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): హైదరాబాదు లోని మణికొండలో బిగ్ బాస్ ఎనిమిదవ కాంటెస్ట్ గౌతం కృష్ణ ను స్వగృములో ఆదివారం కుటుంబ సభ్యులకు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్ ట్రైబల్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, సింగర్ అశ్విని రాథోడ్ వారికి ఘనంగా సన్మానించారు.

## కార్మికులకు రావలసిన బకాయిలు రాబట్టాల్సిందే - కూన శ్రీశైలం గౌడ్ గారు



కుత్బుల్లాపూర్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ : కుత్బుల్లాపూర్నియోజవర్గం పరిధిలో ఐడిఎ జీడిమెట్ల సూపర్ మాక్స్ ఫ్యాక్టరీలో 1050 మంది కార్మికులకు గత రెండు సంవత్సరాల నుండి వారికి రావలసిన బకాయిలు చెల్లించడం లేదని 40 మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని మరియు పిఎఫ్ అంతరాయం వల్ల మరోక ఫ్యాక్టరీలో చేరలేకపోవడం వల్ల మా కుటుంబలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారి యొక్క గోసను మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారితో చెప్పడంతో... మాజీ ఎమ్మెల్యే గారు త్వరలో మిమల్ని గౌరవ ముఖ్యమంత్రి గారితో కలిపించి మీ సమస్యలకు పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ మాక్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ , దయాకర్,కవిత,శ్రీను రామచంద్ర రెడ్డి, భారత్ రాజు, గణపతి, రాజు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి కాకా వర్ధంతి



హుస్నాబాద్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం వెంకటస్వామి కాకా వర్ధంతి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాకా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకై తొలి దశ ఉద్యమం నుండి మలిదశ వరకు ఉద్యమం చేశారని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఎన్నోసార్లు కాంగ్రెస్ అధిష్టానంతో అగ్ర నాయకురాలు సోనియాగాంధీతో తెలంగాణ ఇవ్వవలసిందేనని తెగేసి చెప్పారన్నారు. కేంద్ర మంత్రిగా హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికై కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, భూక్య సరోజన, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తారి రవీందర్, ఎండి హసన్, లావుడ్యా బిక్యా నాయక్, పెరుమాండ్ల నర్సాగౌడ్, బురుగు క్రిష్టస్వామి,రమేష్ గౌడ్, పున్న సది తదితరులు పాల్గొన్నారు

## కౌటిల్య స్కూల్ లో గణిత దినోత్సవం

వరంగల్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):హన్మకొండ పట్టణంలోని వికాస్ నగర్ లోని కౌటిల్య ది స్కూల్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆదివారం గణిత దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకరకాల గణిత శాస్త్రం సంబంధించిన ప్రదర్శనలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ తేశిక్ వర్మ మాట్లాడుతూ మానవ విజ్ఞానంలో అత్యంత ఉపయోగకరమైన,ఆసక్తికరమైన శాస్త్రాలలో గణితశాస్త్రం ఒకటని అన్నారు. ప్రతి వ్యక్తికి వారి రోజువారీ జీవితంలో సాధారణ గణనల నుండి గణిత సాధనాలను ఉపయోగించి విక్రయాలను అంచనా వేయడం వరకు గణితం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అశోక్ రెడ్డి,ప్రిన్సిపల్ శాలిని, డైరెక్టర్ వర్మ,ఉపాధ్యాయులు అంజని, శ్రావణి, రవళి, రజినీకాంత్,జోహార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




జగద్గిరిగుట్ట,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):జగద్గిరిగుట్ట వెంకటేశ్వర నగర్ బాపూజీ స్కూల్ నందు 1999-2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు అంతా కలిసి 25 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సార్ మాట్లాడుతూ విద్యార్థులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తన వద్ద చదువుకున్న విద్యార్థులు డాక్టర్లు లాయర్లు మరియు సాఫ్ట్వేర్లు అయి తమకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టినందుకు సంతోషాన్ని తెలియజేశారు అలాగే చనిపోయిన విద్యార్థులు విజయ్ కుమార్, గణేష్, ఈశ్వర చారి వీరు లేకపోవడం బాధాకరంగా ఉందంటూ వారికోసం ఐదు నిమిషాలు మౌనాన్ని పాటించారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు గారు మేడం అనిత గారు టీచర్లు రాము సార్, మల్లారెడ్డి సార్, వీరన్న సార్, మేరీ టీచర్, చంద్రకళ టీచర్ మరియు విద్యార్థులు అందరూ కలిసి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జవహర్ నగర్ లో 19వ వారం జ్ఞానమాల

జవహర్ నగర్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 19 జ్ఞానమాల వేయడం జరిగింది, జ్ఞానమాల ఉద్దేశం?జ్ఞానాన్ని అందించడమే! భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఉద్దేశం, అందుకుగాను బోధించు, సమీకరించు, పోరాడు, అనే నినాదం. బోధించడం మహనీయుల స్ఫూర్తి, చరిత్ర, భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఆదేశాలపై సమాజానికి అవగాహన కల్పించడం, సమీకరించు కుల మత లింగ బేధం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రజల క్షేమం కోసం సమీకరిస్తాము,

పోరాడుదాం భారత రాజ్యాంగానికి ఎటువంటి ఆటంకం కలిగించిన ఊరుకునే ప్రసక్తి లేదు అని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి అన్నారు, తదుపరి డిసెంబర్ 17న పార్లమెంట్లో అమిత్ షా అంబేద్కర్ నీ అవమానించినట్లుగా వ్యవహరించడం సరికాదు అన్నారు, నిజానికి భారత రాజ్యాంగమే గనక లేకుంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల బ్రతుకులలో వెలుగులు ఉండేవి కావు అని నికచ్చిగా అంటున్న, అందుకే అగ్రవర్ణ ఆర్య బ్రాహ్మణ సంస్కృతి, కొంతమంది మనువాదులు కలిసి, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని జీర్ణించుకోలేక నేటికీ అంబేద్కర్ పై అంచిత వ్యాఖ్యలు చేయడం వారికి అలవాటుగా మారింది, అమిత్ షా మీ మాటలు వెనక్కి తీసుకోవాలి, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిన ఏ భగవాన్ ని ఎన్నిసార్లు తలచినా వీరి జీవితాలలో వెలుగులు రాలేదు, కానీ అంబేద్కర్ పుణ్యమా అంటూ అందరికీ సమాన హక్కులు స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కులు మత స్వేచ్ఛ, కల్పించాడు. అంతే కాకుండా ఆయన ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర దేశం కావాలన్నదే ఆయన ఆశయం, అందుకోసం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అంబేద్కర్ ఆశయసాధనకోసం పనిచేస్తుందని చెప్పి అన్నారు,

అంతేకాకుండా 1990 తర్వాత దేశం సరళీకృత ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ వనరులు 90 శాతం ప్రైవేట్ పరం అయినాయి ఈ ప్రైవేటీ కరణ అనేది పెద్ద మోసం,పెద్ద కుట్ర, ఇక్కడ ప్రైవేట్ కరణం లో రిజర్వేషన్లు వుండవు

అంటే ప్రైవేటీకరణ పేరుతో, అడుగు కులాలను, అన్నింటికి దూరం చేయడమే వారి ఏకైక లక్ష్యం, ముఖ్యంగా విద్య ఉద్యోగ రంగాలలో జరిగిన ప్రైవేటీకరణ అడుగు కులాలకు అందకుండా చేయడమే వారి ఏకైక లక్ష్యం.

అందుకోసమే ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లను అమలు చేయాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కోయడ వెంకటేష్,గాదే రమేష్,రామగిరివిజయశంకర్,కళాకారులు గడ్డం గిరి, ఏర్ర రమేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రామానుజన్ జయంతి

హసన్ పర్తి,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): ఈరోజు (22-12-2024) గ్రేటర్ వరంగల్ 1 వ డివిజన్ లోని ముచ్చేర్ల లో జతీయ గణిత శాస్త్ర దినోత్సవం. సందర్భంగా గణిత శాస్త్ర పితా మహుడు శ్రీనివాస రామానుజన్ గారి 137 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం. కేకు కట్ చేస్తున్న బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఈ కార్య క్రమంలో మొట్ల రాజ్ కుమార్,,వెంకటేష్, మల్లేశం, రవి కిరణ్, రాజు, హరీష్, రమేష్, రణధీర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల ఆట



కుత్బుల్లాపూర్,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ): కుత్బుల్లాపూర్131 డివిజన్ మున్సిపల్ ఆఫీస్ వెనుక గుట్టు చప్పుడు కాకుండా కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులను ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు వీరి దగ్గర 14 వేల నగదు 9 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు అప్పగించారు



# సినిమా న్యూస్

## అలా సెర్చ్ చేయడం బాధించింది



మూవీ న్యూస్ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ :కష్ట సమయాల్లో ఇష్టమైనవారి ప్రేమను పొందడమే అసలైన లగ్జరీ.. అంటున్నది బుల్లితెర నటి హీనా ఖాన్! అందానికి తగ్గ అభినయంతో.. టీవీ స్టార్‌గా ఎదిగింది హీనా! జెట్ వేగంతో దూసుకెళ్తున్న ఆమె కెరీర్‌కు.. 'క్యాన్సర్' సడెన్ బ్రేకులు వేసింది. ఈ ఏడాది ప్రారంభంలోనే తాను బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడ్డట్టు చెప్పి.. అభిమానులను షాక్‌కు గురిచేసింది. ఒక పక్క కీమోథెరపీ చేయించుకుంటూనే.. అడపాదడపా కెరీర్‌కు సంబంధించిన ఈవెంట్లలోనూ మెరుస్తున్నది.ఇటీవలే.. గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసిన టాప్-10 నటీనటుల జాబితాలోనూ చోటు దక్కించుకున్నది. అయితే, ఇది తనకు ఏమాత్రం గర్వించదగ్గ విషయం కాదనీ.. అనారోగ్య పరిస్థితుల వల్ల ఇలా గూగుల్ మోస్ట్ సెర్చ్‌లో ఉండే పరిస్థితి ఎవరికీ రావొద్దని కోరుకుంటున్నట్టు 'ఇన్‌స్టా'లో పోస్ట్ పెట్టింది.

తానున్న ఈ క్లిష్ట పరిస్థితుల్లో.. తన వర్క్, తన విజయాల గురించి అభిమానులు వెతికి ఉంటే బాగుండేదని రాసుకొచ్చింది కూడా! తాజాగా, తన క్యాన్సర్ చికిత్స ప్రయాణాన్ని.. అందులో ఎదురవుతున్న సవాళ్లనూ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నది. కీమోథెరపీ వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలిసే ఫొటోను ఇన్‌స్టా పేజీలో షేర్ చేసింది.

ఈ ఫొటో చూసిన ఆమె అభిమానులు.. కంటతడి ఎమోజీలతో తమ మద్దతు తెలుపుతున్నారు. కఠినమైన సవాళ్లు ఎదురవుతున్నా.. సానుకూలంగా స్పందిస్తూ సాగుతున్న హీనా ఖాన్ ప్రయాణం.. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నదని నెటిజన్లు కొనియాడుతున్నారు. 'ఏ రిశ్తా క్యా కహ్లాతా హై' ధారావాహికతో ఓవర్‌నైట్ స్టార్‌గా ఎదిగింది హీనా ఖాన్. ఆ తర్వాత హిందీ బిగ్‌బాస్‌లోనూ ఎంట్రీ ఇచ్చింది.

## 100 కోట్లు ఇచ్చినా చేయను



మూవీ న్యూస్ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):ఒకప్పటి అందాలతార అమీషా పటేల్‌కి కోపం వచ్చింది. 'గదర్2' దర్శకుడు అనిల్‌శర్మపై అంతెత్తు లేచింది. వివరాల్లోకెళ్తే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అనిల్‌శర్మ మాట్లాడుతూ 'గదర్ 2'లో అత్తగా నటించేందుకు అమీషా అంగీకరించలేదని, నర్గీస్ దత్ లాంటి మహానటీమణులు చిన్న వయసులోనే వృద్ధ పాత్రలు పోషించారని ఎంత నచ్చజెప్పినా.. ఆమె మాత్రం చేయను గాక చేయనన్నదని ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై అమీషా వివరణ ఇస్తూ.. 'డియర్ అనిల్.. అది జీవితం కాదు. కేవలం సినిమా.కాబట్టి తెరపై నేను ఏం చేయాలి? ఏం చేయకూడదు అనేది పూర్తిగా నా వ్యక్తిగతం. 'గదర్' కోసమే కాదు, ఏ సినిమా కోసమైనా సరే.. అత్తయ్య పాత్రలు నేను చేయను. వందకోట్లు ఇచ్చినా అలాంటి పాత్రలకు అంగీకరించను. మీరంటే నాకెంతో గౌరవం. దాన్ని తగ్గించుకోవద్దు.' అంటూ ఘాటుగా స్పందించింది అమీషా.

## అయిష్టంగానే.. అబ్బాయిగా!



మూవీ న్యూస్ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. సహజమైన నటనతో మెప్పించి.. సక్సెస్ కొట్టారు. అలా.. బాలనటుడిగా ఒక తరానికి గుర్తుండిపోయిన నటి.. అహ్సాస్ చన్నా! పరిశ్రమలోకి అబ్బాయిగా అడుగుపెట్టి.. ఇప్పుడు హీరోయిన్‌గా రాణిస్తున్నది. అయితే, బాల్యంలో తాను బలవంతంగానే బాలుడి పాత్రలు వేసినట్లు తాజాగా చెప్పుకొచ్చింది.ముంబయిలోని పంజాబీ సిక్కు కుటుంబంలో జన్మించిన అహ్సాస్ చన్నా.. ఐదేళ్ల వయసులోనే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'వాస్తు శాస్త్రం' చిత్రంలో సుస్మితాసేన్ కొడుకు 'రోహన్'గా వెండితెరకు పరిచయమైంది. 2004లో విడుదలైన ఈ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించారు. 2006లో కరణ్ జోహార్ దర్శకత్వం వహించిన హిట్ చిత్రం.. 'కభీ అల్విదా నా కెహనా'లోనూ షారుఖ్ ఖాన్ - ప్రీతి జింటా కొడుకు 'అర్జున్' పాత్రలో ఒదిగిపోయింది.ఈ సినిమా అహ్సాస్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'మై ఫ్రెండ్ గణేశ్' చిత్రంలో వినాయకుడి స్నేహితుడు 'ఆశు'గా అలరించింది. ఇలా.. బాలనటిగా కంటే, బాల నటుడిగానే ప్రేక్షకులకు దగ్గరైంది అహ్సాస్ చన్నా. అయితే, తనకు ఏమాత్రం ఇష్టం లేకుండానే సినిమాల్లో అబ్బాయి పాత్రలు చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది చన్నా! తాజాగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ విషయాలను వెల్లడించింది.తమ కుటుంబ సంప్రదాయంలో భాగంగా.. చిన్నతనంలో ఆమెకు గుండు చేయించారట. అప్పుడే 'వాస్తుశాస్త్రం' ఆడిషన్స్ పాల్గొన్నది చన్నా. ఆమె నటనకు ఫిదా అయిన సినిమా బృందం.. బాలనటుడి పాత్రకు ఎంపిక చేసింది. ఆ సినిమా హిట్ అవ్వడంతో.. చన్నాకు వరుస అవకాశాలు దక్కాయి. అయితే.. అవన్నీ అబ్బాయి పాత్రలే! దాంతో బాలీవుడ్ డిమాండ్ మేరకు.. తాను ఎప్పుడూ జుట్టు కత్తిరించుకొనే ఉండేదాన్ననీ, అబ్బాయిల్లానే డ్రెస్సింగ్ చేసుకునేదాన్ననీ వెల్లడించింది. ఈ విధానం తనను మానసికంగా చాలా ప్రభావితం చేసిందనీ చెప్పుకొచ్చింది. "కభీ అల్విదా..' తర్వాత అబ్బాయి పాత్రలు మానేద్దామని అనుకున్నా.. మంచి అవకాశాలు రావడంతో కొనసాగించక తప్పలేద'ని ఆమె వాపోయింది. ప్రస్తుతం హీరోయిన్‌గా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ బిజీగా మారిపోయిందీ భామ. ఇన్‌స్టాలోనూ అనేక బ్రాండ్లకు అంబాసిడర్‌గా పనిచేస్తున్నది.

## అనుకున్నట్టే ట్రోల్ చేశారు



మూవీ న్యూస్ ,22 డిసెంబర్ ( క్రాంతి న్యూస్ ):మాటల్లో పొరపాట్లు దొర్లడం సహజం. ముఖ్యంగా సినిమాల విషయంలో ఓ పేరుకు బదులు మరో పేరు చెప్పేయడం ప్రతి ఒక్కరికీ జరుగుతూనే ఉంటుంది. ఇటీవల రష్మిక మందన్నా ఓ ఇంటర్వ్యూలో అలాంటి పొరపాటే చేసింది. విజయ్ 'గిల్లీ' సినిమా గురించి మాట్లాడుతూ 'నేను థియేటర్లో చూసిన తొలి సినిమా 'గిల్లీ'. వెండితెరపై చూసిన తొలి హీరో విజయ్ సార్. అందులోని పాటలంటే నాకు చాలా ఇష్టం. ఆ పాటలకు ఎన్నోసార్లు స్టేజ్‌పై డాన్సులు చేశా.' అని చెప్పుకొచ్చింది. అంతవరకూ బాగానే ఉంది.. చివర్లో 'గిల్లీ.. తెలుగులో మహేశ్ సార్ నటించిన 'పోకిరి'కి రీమేక్' అని సెలవిచ్చేసింది. నిజానికి 'గిల్లీ'.. మహేశ్ 'ఒక్కడు' సినిమాకు రీమేక్.మరి సోషల్ మీడియా ఊరుకుంటుందా!? ట్రోల్స్ మొదలయ్యాయి. ఆ వీడియో షేర్ చేస్తూ, రష్మికను ఆటపట్టించడం మొదలుపెట్టారు. దాంతో నాలిక కరుచుకున్న మన నేషనల్ క్రష్.. వెంటనే మరో వీడియో పోస్ట్ చేసింది.. 'గిల్లీ.. ఒక్కడు రీమేక్ కదా.. ఇంటర్వ్యూ అవ్వగానే అనుకున్నా వీడియోను ట్రోల్ చేస్తారని.అనుకున్నట్టే జరిగింది.. నిజంగా సారీ.. 'పోకిరి'ని అదే పేరుతో తమిళంలో రీమేక్ చేశారుకదా.. నాకు తెలుసు. ఏదేమైనా నాకు వారి సినిమాలన్నీ ఇష్టమే..' అంటూ ఫన్నీ ఎమోజీలు జోడించింది రష్మిక. ఇదిలావుంటే.. 'పుష్ప2' హిట్‌తో మంచి జోష్ మీదున్న ఈ అందాల భామ చేతులో ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. కుబేరా, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాల్లో ఆమె నటిస్తున్నది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com